క్లుప్తంగా

పశువులకు టీకాలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగమణి

కె.గంగవరం: గ్రామాల్లో ఉన్న ప్రతి పాడి రైతు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు వ్యాక్సిన్ వేయించుకోవాలని సర్పంచులు పిల్లి రాంబాబు, నానాపరపు కల్యాణి కోరారు. మండల పరిధిలోని కుడుపూరు, అముజూరు గ్రామాల్లో బుధవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 13వ తేదీ వరకు వ్యాక్సిన్ వేస్తారన్నారు. ప్రతి పాడిపశువుకు టీకాలు వేసేందుకు డోసులు అందుబాటులో ఉన్నాయని సిబ్బంది గ్రామాలకు వచ్చి గా వ్యాక్సినేషన్ వేస్తారని పేర్కొన్నారు. అముజూరులో జరిగిన పశువైద్య శిబిరంలో ద్రాక్షారామ పశువైద్యశాల వైద్యులు కృష్ణార్జున్ పశువులకు పరీక్షలు చేశారు. పశువైద్యులు బిందు, పశువైద్య సహాయకులు పి.సూర్యకుమారి, ఏవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సర్పంచ్ శ్రావణి

కపిలేశ్వరపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని విజయవాడలో అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలన్నారు. కపిలేశ్వరపురం, అంగర, తాతపూడి, వెదురుమూడి, పడమర ఖండ్రిక, వల్లూరు, నల్లూరు, వడ్లమూరు, అచ్యుతాపురం, నల్లూరు, కాలేరు, టేకి, మాచర, కోరుమిల్లి, వాకతిప్ప, అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి మాట్లాడుతూ సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రేవు శ్రీనుకు పరామర్శ



శ్రీనును పరామర్శిస్తున్న పద్మనాభం తదితరులు

కె.గంగవరం: మండల పరిధిలోని కోటిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు పప్పుల మసేను వెంకన్న(రేవు శ్రీను) తల్లి వృద్ధాప్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన్ని కాపు నేత ముద్రగడ పద్మనాభం, చిట్టూరి రవీంద్ర, వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనర్ ఓబులనేని రాజ్‌కుమార్ తదితరులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

పండగ పేరుతో పందేలు కాస్తే కఠిన చర్యలు

రాయవరం: సంక్రాంతి పండగ పేరు చెప్పి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాయవరం ఎస్సై జి.నరేష్ హెచ్చరించారు. రాయవరంలో బుధవారం ఎస్సై నరేష్ గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ పండగ పేరుతో కోడిపందాలు, గుండాట, అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే ఉపేక్షించమన్నారు. కోడిపందాలకు అనుమతి లేదని, ఎక్కడైనా నిర్వహిస్తే చర్యలు తప్పవని, పందాలకు స్థలం ఇచ్చిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. కోడిపందాలు నిర్వహించకుండా ఉండడానికి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని, చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే 08857 235333, 9440904843 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో తహసీల్దారు కేజే ప్రకాష్‌బాబు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న రుద్ర ప్రభలు

అంబాజీపేట: సంక్రాంతి పండగను పురస్కరించుకుని కనుమ రోజున మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో నిర్వహించే ప్రభల ఉత్సవానికి తరలివచ్చే రుద్ర ప్రభల నిర్మాణాలను బుధవారం పూజలు చేసి ప్రారంభించారు. గంగలకుర్రు అగ్రహారం, వక్కలంక, నేదునూరు తదితర గ్రామాల్లో ప్రభలను గ్రామస్తులు, యువకులు సిద్ధం చేస్తున్నారు. ప్రభల అలంకరణకు అవసరమైన తాడిశూలం, వెదురుబొంగులు, పోక కర్రలు, నెమలి పింఛాలు, రంగురంగుల వస్త్రాలతో రుద్ర ప్రభలను సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. ఎంతో ప్రాముఖ్యం కలిగిన ప్రభల ఉత్సవం ఈ నెల 16వ తేదీన జగ్గనతోటలో జరగనుంది.

యువతా మేలుకో...

- సమయాన్ని సద్వినియోగం చేసుకో..
- యుక్త వయస్సు జీవితానికి పునాదని తెలుసుకో..
- పెడదోవ నుంచి తొలగి సేవాదృక్పథంతో ముందుకు కదులు
- 12న జాతీయ యువజన దినోత్సవం



కపిలేశ్వరపురం: ప్రస్తుతం సమాజంలో యువత పెడదోవ పడుతున్నారు. వందేళ్ల జీవితానికి యుక్త వయ స్సే పునాదని తెలుసుకునే వాళ్లు కొందరే. సమాజ స్థితిగతులను అర్థం చేసుకుంటూ బాధ్యతాయుతంగా నడుచుకునే యువత ఉన్న దేశం ప్రగతి బాట పడుతుంది. ప్రపంచీకరణ, పాశ్చాత్య సంస్కృతి కరాళ నృత్యం చేస్తున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలోని యువత పెడదోవ పడుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ అనేక మంది యువకులు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తున్నారు. శాస్త్రీయ విజ్ఞానంతో దేశ ప్రగతికి చోదక శక్తిగా మారుతున్నారు. మరికొందరు సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. 12న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కథనం...

భూమి కదలికలపై పరిశోధనలో ప్రగతి...

కపిలేశ్వరపురం మండలం అంగరకు చెందిన వాకా దివ్యశేఖర్ భూమి కదలికలపై పరిశోధన చేసి శాస్త్రీయ విజ్ఞానాన్ని సమాజానికి పంచారు. ముంబై ఐఐటీలో శాటిలైట్ రాడార్ చిత్రాలను ఉపయోగించి పరిశోధనను చేశారు. భూకంపాల వచ్చే భూ కదలికలు, భూగర్భ జలాల అతి వినియోగం వల్ల భూమి కుంగిపోవడమనే అంశాలపై పలు పరిశోధనా పత్రాలను పబ్లిష్ చేశారు. బెంగళూరు, అహ్మదాబాద్, ఢిల్లీ, స్పెయిన్‌లలో నిర్వహించిన పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో తన పరిశోధనా అంశాలపై ప్రసంగించి ఖ్యాతిని గడించారు. ఆయన ప్రగతిని ప్రశంసిస్తూ పలు సంస్థలు ఘనంగా సత్కరించాయి.

పేదల చదువును ప్రోత్సహిస్తూ...

కె.గంగవరం మండలం సుందరపల్లికి చెందిన అడపా మహీజా దంత వైద్యురాలుగా స్థిరపడ్డారు. తన తండ్రి అడపా సత్యనారాయణ తనతో పాటు ఇద్దరు సోదరులను కష్టపడి చదివించారు. సామాన్యుల జీవితాలకు చదువు జీవనాధారమవుతుందన్న విషయాన్ని సమాజానికి తెలియజెప్పాలన్న తలంపుతో పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. తన భర్త మొఖమాటం హనుమంతరావునాయుడు సహకారంతో ఏటా సుందరపల్లిలోని ఉన్నత పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తున్నారు. కరోనా సమయంలో పలువురు పేద విద్యార్థులకు ఆర్థిక సాయమందించి సేవాతత్పరతను చాటుకున్నారు. తన బిడ్డ మన్‌ప్రీత్ పుట్టినరోజును పేద విద్యార్థుల మధ్య జరుపుకొంటూ వారికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు.

స్ఫూర్తిదాయకంగా యువత

2019, 1920లలో కరోనా విలయంలో ప్రాణాలకు ఎదురొడ్డి మృతదేహాలకు దహన సంస్కారాలు చేసేందుకు ముందుకొచ్చారు మండపేటకు చెందిన సయ్యద్ ఇబ్రాహీం షరీఫ్ తదితర ముస్లిం యువకులు. కరోనా ఫస్ట్ వేవ్ సెకండ్ వేవ్‌లలో జమాతె ఇస్లామీ హింద్ అనుబంధ సంస్థలైన ఎస్ఐఓ, ఐవైఎం కార్యకర్తలుగా విశేషమైన సేవా కార్యక్రమాలను నిర్వహించారు. బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన రామచంద్రపురానికి చెందిన పడాల విజయ నాగ గంగాధర్ తనే స్వయంగా విశ్వ చైతన్య శక్తి చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసుకుని సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. కపిలేశ్వరపురం రెండు నియోజకవర్గాల్లో స్ఫూర్తిదాయకమైన యువత గ్రామానికి చెందిన పితాని సురేష్‌కు కుంగ్ ఫూపై ఆసక్తి పెంచుకుని ఆ క్రీడలో రాణిస్తున్నాడు. 2008లో విజయనగరంలో నిర్వహించిన కుంగ్ ఫూ కరాటే జాతీయ స్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్, విజయవాడ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజతపతకాన్ని దక్కించుకున్నాడు. ఇలా అనేక రంగాల్లో యువత రాణిస్తున్నారు.



న్యూఢిల్లీలో తన పరిశోధనా అంశాలపై ప్రసంగిస్తున్న వాకా దివ్యశేఖర్

మనిషి ఆలోచనలు విస్తరించాలి



అధునాతన విజ్ఞానం ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చింది. దాని వెనుక అనేక మంది శాస్త్రవేత్తల కృషి దాగి ఉంది. శాస్త్రీయ అంశాలు సజీవమైనవి. మనిషి జీవితంలో అత్యంత కీలకంగా పనిచేస్తాయి. యువత తన శక్తి సామర్థ్యాలను జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం చేసుకోవాలి. భూమి నిత్యం చలనంలో ఉన్నట్టే మానవ జీవితంలో పరిస్థితిలు సైతం చలనంలో ఉంటుంటాయి. నిన్న అనుకున్న పరిస్థితులు నేడు ఉండవు. నేటి పరిస్థితులు రేపటికి ఉండవు. అందుకే మనిషి నిత్య జ్ఞానంతో మెలగాలి. పరిస్థితులను అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలి.

– వాకా దివ్య శేఖర్, అంగర, కపిలేశ్వరపురం మండలం

చదువు ప్రాధాన్యాన్ని గుర్తించాలి



మనిషి జీవితంలో ఆస్తిపాస్తులు ఎలా ఉన్నా విజ్ఞానం మనిషి తత్వాన్ని చాటుతుంది. విజ్ఞాన సముపార్జనకు విద్యార్థి దశలో చదువు అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. సమాజంలోని తిరోగమణ విపత్కర పరిస్థితులకు లొంగకుండా యువత చదువుల్లో శ్రమించాలి. శాస్త్రీయ విజ్ఞానానికి పునాది చదువు. అది అందరికి అందించగలిగితే మెరుగైన సమాజాన్ని కచ్చితంగా నిర్మించుకోగలమని నమ్ముతాను.

– అదపా మహీజా, సుందరపల్లి, కె.గంగవరం మండలం

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రసాద్

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం కేశవరంలో పోలింగ్ బూత్‌లను రామచంద్రపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ బుధవారం పరిశీలించారు. రానున్న ఎన్నికలు నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా గ్రామంలో ఆయన పర్యటించారు. ఆయన వెంట ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు పెదపాటి ఉమామహేశ్వరరావు, సహకార సంఘం డైరెక్టర్ చంద్రమళ్ల యేసయ్య ఉన్నారు.

రాయవరం: త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల వాతావరణం చోటు చేసుకుంటోంది. ఇప్పటికే రెవెన్యూ శాఖ పోలింగ్ స్టేషన్లను పరిశీలించింది. రాయవరం మండలంలోని 12 గ్రామాల్లో ఎంపిక చేసిన పోలింగ్ బూత్‌లను రామచంద్రపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్లలో ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు అనుకూలంగా ఉన్నాయా? లేదా?, విద్యుద్దీకరణ, తాగునీరు, మరుగుదొడ్లు, వెంటిలేషన్ ఎలా ఉంది? తదితర విషయాలను పరిశీలించారు. రాయవరం ఎస్సై జి.నరేష్‌తో కలిసి ఆయన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

రామచంద్రపురం రూరల్: బాపనయ్యచెరువులో బుధవారం ద్రాక్షారామ పోలీసులు అక్రమంగా మద్యం అమ్ముతున్న కట్టా శ్రీనివాస్‌ను అదుపులోనికి తీసుకొని, అతని నుంచి 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు ద్రాక్షారామ ఎస్సై సురేంద్ర తెలిపారు.

పారదర్శకంగా ఓటరు నమోదు ప్రక్రియ

ఆర్డీవో సుధాసాగర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సుధాసాగర్

రామచంద్రపురం: నియోజకవర్గంలో ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగుతోందని, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో ఎస్. సుధాసాగర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలో మండలాల వారీగా ఆన్‌లైన్ 15.04.2023 నుంచి 09.12.2023, 10.12.2023 నుంచి 09.01.2024 వరకూ వచ్చిన ఫారం–6, ఫారం –7, ఫారం –8 మొత్తం క్లైమ్స్, తిరస్కరించిన దరఖాస్తులు, పెండింగ్ వివరాలపై రాజకీయ పార్టీ నాయకులకు వివరణ ఇచ్చి కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించి కొత్త ఓటర్లను నమోదు చేస్తున్నట్టు తెలిపారు. దివ్యాంగ ఓటర్లను గుర్తించి వారిని పీడబ్ల్యూ ఓటర్లగా నమోదు చేస్తున్నామని ఎన్నికలపై ఫిర్యాదులు పరిష్కరించేందుకు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్, ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి జరిగే అల్లర్లను గొడవలను పరిష్కరించేందుకు ఓ హెల్ప్ డెస్క్ ఉండాలని సూచించారు. అంగ వైకల్యం బాగా ఎక్కువగా ఉన్న వారు, బెడ్ రెస్ట్ మీద ఉన్న వారి ఇంటికి ఎన్నికల సిబ్బంది వెళ్లి వారి చేత ఓటు వేయించే ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ఇచ్చిన సూచనలు సలహాలు తీసుకొని పై అధికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి



అర్తమూరులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న విజయభాస్కరరెడ్డి తదితరులు.

కపిలేశ్వరపురం (మండపేట): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాశయుని అడుగుజాడల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తూ సామాజిక సాధికారతకు పాటుపడుతున్నారని వైఎస్సార్ సీపీ నేత, మండల మాజీ ఉపాధ్యక్షుడు గొలుగూరి విజయభాస్కర రెడ్డి అన్నారు. విజయవాడలో త్వరలో 125 అడుగుల అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణను పురస్కరించుకుని బుధవారం మండలంలోని అర్తమూరులో సంతకాల సేకరణను విజయభాస్కర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారు అభివృద్ధి సాధించాలన్నదే అంబేడ్కర్ ఆశయమన్నారు. అందుకనుగుణంగానే సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. తొలుత గ్రామంలోని ఎస్సీ కాలనీల్లోని అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. ఈఓ అనిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం నేత గొలుగూరి సందీప్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, దళిత సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలకూ ప్రాధాన్యం



రాయవరంలో క్రీడా పోటీలను వీక్షిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ద్రాక్షారామలో కబడ్డీకి సిద్ధమైన క్రీడాకారులు



గొల్లపాలెంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా ప్రారంభం

రాయవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు, క్రీడలకు సమ ప్రాధాన్యమిస్తున్నారని ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. రాయవరం శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శ్రీనివాసరావు, వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను నిర్వహిస్తోందన్నారు. క్రీడలతో కూడా ఉజ్వల భవిష్యత్తు క్రీడాకారులకు ఉందన్నారు. ఎంపీడీవో కొవ్వూరి నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకూ మండల స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. మండల స్థాయిలో 19 సచివాలయాల పరిధిలో 188 టీంలు రాయవరం, చెల్లూరు, వెంటూరు మైదానాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులను ప్రజాప్రతినిధులు పరిచయం చేసుకున్న అనంతరం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో సర్పంచులు వాసంశెట్టి వెంకట్రావు, మల్లిడి సూరారెడ్డి, ఎంఈవోలు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా మండలంలోని ద్రాక్షారామలో బుధవారం శ్రీ పీవీఆర్ క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి కబడ్డీ, మహిళా క్రికెట్, ఖోఖో ఆటల్లో మహిళలు, యువతీ, యువకులు జోరుగా, హుషారుగా పాల్గొన్నారు. దీనితో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పంచాయతీ కార్యదర్శి వలివేటి సూర్యసుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ రెడ్నం సతీష్, వార్డు సభ్యుడు డేగల వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు గెడ్డం అనురాధ, కోశెట్టి శ్రీనివాస్, ఎ. ఉమ, సీహెచ్ సుజాత, తోట నాగమణి, ఎన్. సత్యనారాయణ, ఎస్. మల్లీశ్వరి, స్వాతి లు ఆటల పోటీలను పర్యవేక్షించారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు బుధవారం నిర్వహించారు. ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో పోటీల్లో జరిగాయి. క్రీడలను ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి ప్రారంభించారు. గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పోటీలను వీక్షించారు.

కేశవరంలో...

గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. క్రీడాకారులు విశేషమైన ప్రతిభను కనబర్చారు. క్రీడా జెర్సీలను అందజేశారు. కార్యక్రమంలో గనిశెట్టి సత్తిబాబు, డా.డి. రామారావు, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

కాజులూరు: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించాలని ఎంపీపీ మాత భారతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా గత నెల 24వ తేదీ నుంచి నిర్వహించిన గ్రామీణ స్థాయి ఆటలపోటీల్లో 250 మంది క్రీడాకారులు మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం గొల్లపాలెంలో క్రికెట్ తదితర ఆటలకు, కాజులూరులో వాలీబాల్, కబడ్డీ తదితర ఆటలకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పీడీ జీజేఆర్ఎస్ కౌర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, గ్రామ సర్పంచులు దండంగి సరోజిని, పోతురాజు ప్రసన్నమౌనిక, నెల్లి బ్రహ్మాజి, ఎంపీడీఓ రత్నరాజు, పీడి సునీల్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ పెంకే సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్రాంతి వచ్చిందయ్యా..



కాజులూరు కళాశాలలో భోగిమంట వేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

కాజులూరు: మండలంలోని పలు గ్రామాల్లో ముందుగానే సంక్రాంతి పండగ వచ్చేసింది. బుధవారం మండలంలోని కాజులూరు, గొల్లపాలెం తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు సంక్రాతి సంబరాలు చేసుకున్నారు. సంప్రదాయాలను వివరిస్తూ హరిదాసుల వేషధారణలతో కీర్తనలు ఆలపిస్తూ వినూత్నరీతిలో విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ వాతావరణం ఉట్టిపడేలా భోగిమంటలు వేశారు. కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలువురు విద్యార్థులు పోటాపోటీగా ముగ్గులు పెట్టి చూపరులను ఆకర్షించారు. పలువురు స్థానిక అధికారులు, నాయకులు కార్యక్రమాన్ని తిలకించి విద్యార్థులరు అభినందించారు. పోటీల్లో విజేతలకు కళాశాల పిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వారాయ, కోకోకోలా సంస్థలు, డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రంగవల్లుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు సృజనాత్మకతతో అద్దిన ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ టీకేవీ శ్రీనివాసరావు, కోకాకోలా సంస్థల ప్రతినిధులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. సంక్రాంతి సంబరాలతో విద్యార్థులు సందడిగా సాగారు.

శనైశ్చర క్షేత్రంలో సంక్రాంతి సంబరాలు

కొత్తపేట: మందపల్లి ఉమా మందేశ్వర (శనైశ్చర) దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఏసీ, దేవస్థానం ఈఓ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. గంటారెడ్డుల బృందం, హరిదాసు కీర్తనలతో పాటు భోగిమంట ఏర్పాటుచేశారు. జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ సాదు వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సిద్దంశెట్టి వీవీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ గ్రంధి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సప్తాహ మహోత్సవం ప్రారంభం

మామిడికుదురు: పెదపట్నం గ్రామంలోని మూలేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి, కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో 19వ సప్తాహ మహోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తోరం యువరాజు, సూర్యకుమారి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కలశ స్థాపనతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ నెల 17 వరకూ సప్తాహ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

పేదల ఆరోగ్య రక్షణే జగన్ లక్ష్యం



మండపేటలో లబ్ధిదారుకు వివరాలను అందజేస్తున్న చైర్‌పర్సన్ పతివాడ

కపిలేశ్వరపురం (మండపేట): పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. పట్టణంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండో విడత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైఎస్సార్ కాలనీ టిడ్కో గృహాల సముదాయం వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో 15, 20 వార్డు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్యులు పలు పరీక్షలను చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, పీఏసీఎస్ చైర్మన్ పెంకే గంగాధర్, కౌన్సిలర్లు గ్రంధి శ్రీనివాసు, చిట్టూరి సతీష్, మందపల్లి రవికుమార్, శెట్టి కల్యాణి, బొక్కా సరస్వతి, నీలం దుర్గ, డా.గోపికృష్ణ, పీహెచ్‌సీ సూపర్ వైజర్లు సురేష్, కె.ఇందిర, సచివాలయ కన్వీనర్లు పేరూరి మాధవి, గనిపే భూషణం, గృహ సారథులు కాకాడ నూకరాజు, యాదగని చంటి, కొమ్మోజు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లీలాకృష్ణకు సొంత సామాజికవర్గంలోనే ఆదరణ లేదు



అంగరలో విలేకరులతో మాట్లాడుతున్న దళిత నాయకులు

కపిలేశ్వరపురం (మండపేట): జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణకు తన సొంత సామాజికవర్గంలోనే ఆదరణలేదని, ఆయనకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును విమర్శించే అర్హత లేదని కపిలేశ్వరపురం మండలం దళిత నాయకులు అన్నారు. అంగరలో మండల పరిషత్ విప్ పలివెల మధు, వైఎస్సార్ సీపీ సేవాదళ్ కన్వీనర్ పాలింగి కిశోర్, సచివాలయాల కన్వీనర్ పాలింగి శ్రీనివాస్, దళిత నాయకులు ఏలేటి గంగరాజు, పీతల బంగారం, నేల సూర్యకుమార్, సవిలే జయంతిబాబు, రేలంగి శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్సీ తోటపై జనసేన నేత లీలాకృష్ణ విమర్శించడాన్ని ఖండించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును ఢీకొనే రాజకీయ సత్తా లీలాకృష్ణకు లేదన్నారు. తాను తన సొంత పార్టీని పక్కన పెట్టి మరో పార్టీకి కొమ్ము కాసేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని లీలాకృష్ణ తీరును దళిత నాయకులు విమర్శించారు.

కాకినాడ వెళ్లి పింఛను అందజేత



ఆరోగ్యశ్రీ కార్డును ఆనందంగా చూస్తున్న వృద్ధుడు సత్యానందం

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామకు చెందిన వృద్ధుడు తోట సత్యానందం కాకినాడ వృద్ధాశ్రమంలో ఉంటున్నాడు. ఈ క్రమంలో వలంటీర్లు చేగొండి సూర్యప్రకాశ్, చెరుకు శివ బుధవారం కాకినాడ వెళ్లి పింఛను అందజేశారు. దీంతో పాటు రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం పొందేలా సిద్ధం చేసిన ఆరోగ్యశ్రీ కార్డును కూడా అందజేశారు. దీనితో ఆ వృద్ధుడు తనను వెతుక్కుంటే వచ్చిన వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపాడు.

కిక్ బాక్సింగ్‌లో దినేష్‌కు గోల్డ్ మెడల్



దినేష్‌ను సత్కరిస్తున్న ప్రముఖులు

రాజోలు: నిడదవోలులో ఈ నెల 9న జరిగిన అంతర్ కళాశాలల కిక్ బాక్సింగ్ పోటీల్లో రాజోలుకు చెందిన విద్యార్థి సీహెచ్ దినేష్ గోల్డ్ మెడల్ సాధించాడు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో దినేష్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సాయిబాబు, వైస్ ప్రిన్సిపాల్ పద్మనాభం సత్కరించి, రూ.రెండు వేల నగదు పారితోషికం అందజేశారు. అలాగే మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ శైలజ రూ.వెయ్యి పారితోషికం ఇచ్చారు. కళాశాల పీడీ బి.మధుకుమార్ సారథ్యంలో నిడదవోలులో ఎస్వీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జరిగిన పోటీల్లో దినేష్ ఈ ప్రతిభ కనబరిచాడు. త్వరలో స్వామి వివేకానంద సుభాశ్రీ యూనివర్సిటీ(మీరట్)లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటాడు.